## గోధుమకుంటలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

కీసర: గోధుమకుంట గ్రామంలో నల్ల పోచమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆదివారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా భక్తిభావం కలిగి ఉండాలన్నారు. మాజీ సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, ఎర్రోల్ల పర్వత్‌రెడ్డి, చీర కృష్ణయాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మంచాల పెంటయ్య, ఎంపీటీసీ సభ్యుడు మంచాల కిరణ్‌జ్యోతిప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం




సర్టిఫికెట్ అందుకున్న శంకరాచారి

జవహర్‌నగర్: యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని అంతర్జాతీయ యోగా టీచర్ శంకరాచారి అన్నారు. ఉత్తరాఖండ్‌లోని రిశికేష్‌లోని యోగా ఆశ్రమమైన రుద్రయోగ్‌పీఠ్‌లో యోగా గురువు గగన్ జైన్ సమక్షంలో జవహర్‌నగర్‌కు చెందిన శంకచారి కఠోర శ్రమతో యోగా నేర్చుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న శంకరాచారికి ఆదివారం రుద్రయోగ్ పీఠాధిపతులు ధ్రువపత్రాన్ని అందజేశారు. ఈ మేరకు జవహర్‌నగర్‌కు చెందిన పలువురు శంకరాచారిని అభినందించారు.

## సబ్బండ వర్గాల నాయకుడు అంబేడ్కర్



మాట్లాడుతున్న కిశోర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జగదీశ్‌గౌడ్

ఘట్‌కేసర్: అంబేడ్కర్ సబ్బండ వర్గాలకు ఆదర్శమని కౌండిన్య యువజన సంఘం అధ్యక్షుడు కిశోర్‌గౌడ్, సభ్యులు ఎఫ్‌ఎస్‌సీఎస్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ వార్డు సభ్యుడు జగదీశ్‌గౌడ్ అన్నారు. పట్టణంలో అంబేడ్కర్ విగ్రహానికి అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పూలమాల కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. దాసు, అశోక్‌గౌడ్, నర్సింగ్‌రావు, నంబియార్, సాయిలు, వెంకటేశ్వర్‌రావు, సురేశ్‌గౌడ్, కల్యాణ్, సురేశ్‌గౌడ్, భరత్, సచిన్, సాయికిరణ్ పాల్గొన్నారు.

## నారపల్లిలో బీఆర్‌ఎస్ ప్రచారం



నారపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

పోచారం: లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం నారపల్లిలో ప్రచారం చేశారు. ఎంపీ అభ్యర్థితో పాటు బీఆర్‌ఎస్ నాయకులు చామకూర భద్రారెడ్డి, మందడి సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాదరావు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ



ఆలయ ఆవరణలో పూజల్లో భక్తులు

మేడ్చల్: పట్టణంలోని కింది బస్తీలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ ఆలయంలో అమ్మవారి పున ప్రతిష్ఠ మహోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. బస్తీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుణ్యకార్యాలతో మనసుకు ప్రశాంతత

రామంతపూర్: మనం చేసే పుణ్యకార్యాలతోనే మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శారదానగర్‌లో 30 ఏళ్లుగా రేకుల షెడ్డులో చెప్పుల మరమ్మతులు చేసుకుంటూ శివాజీరావు జీవనం సాగిస్తున్నాడు. షెడ్డు శిథిలావస్థకు చేరడంతో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు ఆర్థిక సాయం చేసి నూతన షెడ్డును ఏర్పాటు చేశారు. ఈ షెడ్డును ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. సొంత నిధులతో షెడ్డును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నేత గంధం నాగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

అల్వాల్: మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మచ్చబొల్లారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ అన్నారు. కొంపల్లి... కౌకూర్‌లో బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు ఆదివారం జ్ఞానమాల వేసే కార్యక్రమానికి ఆయన హాజరై నివాళులర్పించారు.

# మల్కాజ్‌గిరిపై ఎగిరేది బీజేపీ జెండా



బీజేపీలో చేరిన వారితో ఈటల, విక్రమ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రవీణ్‌రావు



ఈటల సమక్షంలో బీజేపీలో చేరుతున్న చీర్యాల, యాద్గార్‌పల్లి నేతలు

ఘట్‌కేసర్: మల్కాజ్‌గిరి గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ ఘట్‌కేసర్ మండల అధ్యక్షుడు చలువాదీ ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో ఎదులాబాద్‌కు చెందిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం శామీర్‌పేట్‌లోని ఈటల నివాసంలో బీజేపీలో చేరారు. ఈటల వారికి కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఎదులాబాద్ మాజీ సర్పంచ్ శంకరన్న, తెలంగాణ ఉద్యమకారుడు బట్టి లక్ష్మణ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు నాగరాజు, మోహన్‌రెడ్డి, నరేశ్, రంజిత్, నందు, మనీ, అఖిల్, చిత్తరంజన్, నాగేశ్ బీజేపీలో చేరగా బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఓబీసీ రాష్ట్రనేత రామోజీ, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు శ్రీశైలం, ప్రభంజన్, ఉపాధ్యక్షుడు రఘు, వెంకటరాజు, కుమారస్వామి, సాయికిరణ్, మురళి, ఆంజనేయులు, విజయ్, మల్లేశ్, చిరంజీవి, శ్రీధర్, భానుచందర్, పాండు పాల్గొన్నారు.

**బీజేపీలో చేరికలు**

కీసర: ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద ఎత్తున వివిధ పార్టీలకు చెందిన నేతలు బీజేపీలో చేరుతున్నట్లు బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. కీసర మండలం చీర్యాల, యాద్గార్‌పల్లి గ్రామాలకు చెందిన దొంకని శాలిని, రమేష్‌గౌడ్, చింత శేఖర్, ఆరేపల్లి రాజు, మామిడిపల్లి కమల్‌గౌడ్, కృష్ణ, బాలరాజ్‌నాయక్‌తో పాటు సుమారు 100 మంది ఆదివారం బీజేపీలో చేరారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్‌రెడ్డి, బోడ శ్రీనివాస్‌రావు, కోల బాల్‌రాజ్, వంగేటి బాపురెడ్డి, చంద్రశేఖర్, చిందం నగేష్, ఆంజనేయులు, మల్లేష్‌యాదవ్, ముత్యం, విజయ్‌కుమార్, నర్సింహచారి, కృష్ణయాదవ్, మహేష్, వేణు పాల్గొన్నారు.

**ఈటల గెలుపు ఖాయం**

మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీజేపీ నేతలు ఎన్నికల ప్రచారం చేపట్టారు. నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, నేతలు బండారి శ్రీనివాస్‌రెడ్డి, చినింగని సుధాకర్, మహేంద్‌యాదవ్, నల్ల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం**

మేడ్చల్: బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ఓటు వేయాలని కోరుతూ మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్ బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గిర్మాపూర్‌లోని 89, 90 బూత్‌ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, రాఘవరెడ్డి, సత్యనారాయణ, హేమలతారెడ్డి, జాకట ప్రేందాస్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

**దేశంలో బీజేపీకి ఆదరణ పెరుగుతోంది**

ఘట్‌కేసర్: దేశంలో బీజేపీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని జిల్లా రూరల్ అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు హనుమాన్, అంకుషాపూర్‌లో మండల అధ్యక్షుడు ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో ఘర్ ఘర్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఘట్‌కేసర్‌లో రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి హాజరై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఘట్‌కేసర్‌లో ఆయన మాట్లాడుతూ మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శోభారాణి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కరుణాకర్, బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బాల్‌రాజ్ ముదిరాజ్, లక్ష్మారెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రామతీర్థ, మైపాల్‌రెడ్డి, రవిశంకర్, మాజీ సర్పంచ్ అర్చన, శశికాంత్‌రెడ్డి, నరేశ్‌ముదిరాజ్, వీరేశం, సిద్ధిరాజ్, సంపత్‌రెడ్డి, విక్రాంత్‌రెడ్డి, సుభాషిణి, కిశోర్‌గౌడ్, పవన్, చందు, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, సురేంద్ర, పాండు, సాయికుమార్, శోభన్‌బాబు పాల్గొన్నారు.



గిర్మాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు



ఘట్‌కేసర్‌లో ప్రచారం చేస్తున్న విక్రమ్‌రెడ్డి, హనుమాన్

## అందరం కలిసి బీఆర్‌ఎస్‌ను బలోపేతం చేద్దాం

**పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి**



పీర్జాదిగూడ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ సమన్వయ కమిటీలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి సభ్యులు

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బండారి రవీందర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో 1వ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. డివిజన్ నాయకులు, పార్టీ శ్రేణుల అభిప్రాయం మేరకు నూతన అధ్యక్షుడు కె.ఆంజనేయులు, జనరల్ సెక్రటరీగా రమేష్, జి.గోపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు అక్షిత్ యాదవ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు రామకృష్ణ, ఎస్టీసెల్ అధ్యక్షుడు రాంనాయక్, అడ్వైసర్లు చిరంజీవులు, రమణారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి, మేయర్ జక్క వెంకట్‌రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. త్వరలో డివిజన్ పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు బీఆర్‌ఎస్‌ను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఏనుగు మనోరంజన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షులు నిర్మల, నేతలు కన్నాభాయ్, శ్యామల సాయిలు, నర్సింహ, ప్రశాంత్, కైసర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



వజ్రేష్‌యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

మేడిపల్లి: దేశ సమగ్రతకు,అభివృద్ధికి పాటు పడే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ పాశం శశిరేఖా బుచ్చియాదవ్, పార్టీ 25వ డివిజన్ నాయకులు రాజ్‌కుమార్, సునీల్ ఆధ్వర్యంలో ఆదివారం పలువురు వజ్రేష్ యాదవ్, కుర్ర శివకుమార్, తుంగతుర్తి రవి, బుచ్చియాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. మోదీ నేతృత్వంలో కొనసాగుతున్న బీజేపీ పాలనలో కార్పొరేట్ సంస్థలు బలోపేతమయ్యాయి తప్పితే పేద వర్గాలు మరింతగా దిగజారి పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ అనుసరిస్తున్న విధానాలతో దేశంలోని పేదలు, రైతులు మరింతగా దిగజారి పోతున్నారని విమర్శించారు. మల్కాజిగిరి లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పట్నం సునితామహేందర్‌రెడ్డిని గెలిపించుకుని సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు. నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్యాక్రాంతమైన పార్కులలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను నిలవర్చి కట్టడాలను తొలగించేలా అధికారులకు ఆదేశాలిస్తామని, ఆక్రమణదారులు ఎంతటివారైనా వదిలే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పాశం రాజు యాదవ్, మణిరాం నాయక్, లక్ష్మణ్, జయరాం పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నాట్యకళా సమితి వారు నాదం కార్యక్రమంలో భాగంగా శ్రీ స్వాతి తిరుణాల్ రచనలకి నృత్య రూపకల్పన చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. సుధామాల, చంద్రశేఖర్, అడపా భరణి, వనిర్మాణ, రేణుక ప్రభాకర్, నళిని రమణ తదితర కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మల్లాపూర్: మల్లాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు 2006–2007 సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చదువుకున్న రోజుల్లో ఆడిపాడిన స్మృతులను గుర్తుచేసుకున్నారు. ప్రిన్సిపాల్ రంగారెడ్డి, నర్సింహ, విమల, దేవి, సునంద, సాయికుమారిను సత్కరించారు.

## అవినీతి కేసులో మున్సిపల్ ఉద్యోగి తొలగింపు

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీలోని సర్వీస్ సెంటర్‌లో నిధుల గోల్‌మాల్ విషయంలో సెంటర్ ఇన్‌చార్జి దివ్యను విధుల నుంచి తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ నాగారెడ్డి తెలిపారు. గతనెల 30వ తేదీన అవినీతిమయంగా మేడ్చల్ మున్సిపాలిటీ అనే శీర్షికతో సాక్షి కథనం ప్రచురించగా విచారణ చేపట్టిన అధికారులు సర్వీసు సెంటర్ ఉద్యోగి దివ్యపై మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయించగా తాజాగా ఆమెను విధుల నుంచి తొలగించారు. సర్వీస్ సెంటర్‌లో గోల్‌మాల్ జరిగిన రూ.25 లక్షలు పూర్తిగా రికవరీ అయ్యాయని అధికారులు తెలిపారు. ఆమెపై నమోదైన పోలీస్ కేసు యథావిధిగా కొనసాగుతుందని అన్నారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం స్వాధీనం

పోచారం: అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం సీసాలను పోచారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ రాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు చౌదరిగూడలోని ఓయూ కాలనీ వద్ద పోలీసులు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తి వద్ద మద్యం సీసాల కార్టన్ దొరికింది. నిందితున్ని తొర్రూర్‌కు చెందిన కె.వైభవ్‌గా గుర్తించారు. ఇతను వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్సిటీ హాస్టల్‌లో ఉంటున్నట్లు తెలిసింది. బడ్‌వీజర్ బీర్ కార్టన్ (30 సీసాలు)తో పాటు బ్లాక్ అండ్ వైట్ బ్లెండెడ్ స్కాచ్ విస్కీ బాటిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని, నిందితునిపై కేసు నమోదు చేశారు.

## వడదెబ్బతో చికిత్స పొందుతున్న యాచకుడు



చికిత్స పొందుతున్న యాచకుడు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్‌లో గుర్తు తెలియని ఓ యాచకుడు వడదెబ్బకి గురయ్యాడు. ఎస్సై రాము తెలిపిన వివరాలు ప్రకారం .. ఓ యాచకుడు సికింద్రాబాద్ నుంచి వచ్చి ఘట్‌కేసర్‌లో భిక్షాటన చేసుకుంటున్నాడు. శనివారం వడదెబ్బతో రోడ్డు పక్కన పడి ఉండటంతో స్థానికులు అతడిని ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పోలీసులు అతడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. విచారణలో పేరు గంధం హనుమంతు సికింద్రాబాద్ అంటూ తెలిపాడు. అతడి ఆచూకీ తెలిసిన వారు ఘట్‌కేసర్ పీఎస్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

జవహర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు



## ప్రజా సంక్షేమం కోసం పాటుపడేది కాంగ్రెస్సే..

- బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదాం...
- మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్

జవహర్‌నగర్: మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ జవహర్‌నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం 6, 7, 9, 23 డివిజన్లలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌యాదవ్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం పదేళ్లలో దేశాన్ని మత విద్వేషాలతో రెచ్చగొడుతూ పబ్బం గడుపుతోందని, పేదల అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామని బూటకపు మాటలతో గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో గుణపాఠం చెబుతారన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడేది కాంగ్రెస్ పార్టీ అని, హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు ఆశాకుమారి, పల్లపు రవి, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్, నాయకులు వినయ్‌కుమార్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మంజుల, మెట్టు వెంకన్న, వెంకటేశ్వర్లు, యాకచారి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తాం**

కీసర: మేడ్చల్–మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డి గెలుపు ఖాయమని నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణకాలనీతో పాటు పలు కాలనీల్లో మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని, ఇందుకోసం ప్రజలంతా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మేడ్చల్–మల్కాజ్‌గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజలందరికీ గతంలో ఇచ్చిన 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. మల్లేష్‌యాదవ్, సురేష్, చిట్యాల శ్రీనివాస్‌రెడ్డి, చక్రపాణిగౌడ్, రాంరెడ్డి, రెడ్యానాయక్, వెంకట్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, సత్యనారాయణయాదవ్, నరేందర్, బాబురావు, సదానందం, స్వాతిరెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.



నాగారం మున్సిపాలిటీలో కాంగ్రెస్ నేతల ప్రచారం

## కాంగ్రెస్ కో ఆర్డినేటర్లు వీరే..



మల్లేష్‌గౌడ్



సురేందర్‌ముదిరాజ్



మల్లారెడ్డి

మేడ్చల్: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వివిధ జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్లుగా మేడ్చల్ నాయకులను టీపీసీసీ అధిష్ఠానం నియమించింది. ఈమేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ నియామక పత్రాలను విడుదల చేశారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లికి చెందిన సీనియర్ నాయకుడు రోయ్యపల్లి మల్లేష్‌గౌడ్‌ను పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా, గౌడవెల్లి మాజీ సర్పంచ్ సురేందర్‌ముదిరాజ్‌ను గజ్వేల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా, పూడూర్‌కు చెందిన సీనియర్ నాయకుడు డాక్టర్ రోండ మల్లారెడ్డిని నర్సాపూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా నియమించారు.



## చెట్లకు నిప్పు.. పచ్చదనానికి ముప్పు




అన్నోజిగూడలోని ఎన్టీపీసీ రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లకు ఎవరో నిప్పపెట్టారు. అసలే వేసవి కాలం.. మండుతున్న ఎండల్లో చెట్ల కింద ఉన్న ఆకులు, చెత్తాచెదారానికి నిప్పు పెట్టడంతో పచ్చని చెట్లు కాలిపోయాయి. సుమారు 20 చెట్ల వరకు వేడికి ఎండిపోయాయి. ఎండలు ముదరడంతో పాక్షికంగా కాలిన చెట్లు కూడా చనిపోయే స్థితిలో ఉన్నాయి. ఇలాగైతే పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఎలా ఫలిస్తాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చెట్లకు నిప్పు పెట్టినవారిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు. –పోచారం